క్లుప్తంగా

దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తా



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న దివ్యాంగుల సంఘం నాయకులు

బేస్తవారిపేట: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు గిద్దలూరులో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి వినతిపత్రం ఆదివారం అందచేశారు. వీల్ చైర్లు, ట్రైసైకిళ్లు, చంకకర్రలు, పోలియో బూట్లు, బ్యాటరీ సైకిల్, శ్రవణ పరికరాలు ఇప్పించాలని కోరారు. జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకుడు పోలూరి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి నుంజల శేఖర్, నాయకులు ఎలికపాటి రంగయ్య, చిలకల భూపాల్‌రెడ్డి, తోట నరసింహులు, ఇల్లూరి కాశయ్య, బాల ఓబయ్య, చిట్టెం గంగమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి



దర్శి: మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: ఉద్యోగుల సంక్షేమానికి బూచేపల్లి కుటుంబం కట్టు బడి ఉంటుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక శ్రీకరం ఫంక్షన్ హాలులో ఆదివారం ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లో పీఎఫ్ స్లిప్‌లు ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వెంటనే ఇస్తున్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పీడీ పీఈటీ అసోషియేషన్ కోఆర్డినేటర్ సోము అంజిరెడ్డి, మండల అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరావు, జోనల్ సెక్రటరీ అనిల్ మాట్లాడుతూ ఏపార్టీ అధికారంలో ఉన్నా, బూచేపల్లి కుటుంబం సహకారం అందించడంలో ముందుంటుందన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు ఏడుగురికి రూ. 40 వేలకు పైగా సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ఎంఈఓ కాకర్ల రఘురామయ్య, రమాదేవి, ఖాదర్‌మస్తాన్, చంద్రమౌళి, వాకా జనార్దన్ రెడ్డి, వెంకటరెడ్డి, కోటిరెడ్డి, జైహింద్‌రెడ్డి, కేవీజీ కీర్తి, ధనిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో స్పందన విద్యార్థుల సత్తా



విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్లను అందజేస్తున్న సుధీర్‌కుమార్ రెడ్డి

రాచర్ల: అబాకస్, వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీల్లో స్పందన స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం మార్కాపురంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో రాచర్ల స్పందన స్కూల్ విద్యాసంస్థల విద్యార్థులైన షేక్ నజీర్ బాష, యం వర్షిత్, ఆర్.మనీశ్వర్ రెడ్డి, వి.త్రినాథ్ నాయుడు, వి.నాగ సురేంద్ర, షేక్ సమీర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైనట్లు స్పందన స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సు. ధీర్‌కుమార్ రెడ్డి తెలిపారు. విజయానికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రూ.30 వేల ఆర్థిక సాయం

బేస్తవారిపేట: మండలంలోని జేబీకే పురంలో తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలైన ముగ్గురు పిల్లలకు జైజవాన్ సేవా ఫౌండేషన్ నాయకులు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందచేశారు. రూ.30 వేల నగదును జైజవాన్ సేవా ఫౌండేషన్ కన్వీనర్ పూనూరు గురువారెడ్డి, సభ్యులు పంపిణీ చేశారు.

ఘర్షణపై అట్రాసిటీ కేసు నమోదు

మార్కాపురం: పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో ఎదురెదురుగా ఉన్న దుకాణదారుల మధ్య ఘర్షణ తలెత్తడంతో మనస్థాపం చెందిన ఒక మహిళ వాస్మోల్ తాగి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించింది. ఈ సంఘటనపై ఆదివారం ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కూరగాయల మార్కెట్‌లో భారతి, దూదేకుల హుస్సేన్‌బీ ఎదురెదురుగా దుకాణాలు నిర్వహించుకుంటున్నారు. అయితే గత కొన్ని రోజుల నుంచి వ్యాపార పరంగా ఇరువురూ దూషించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఇరువురి మధ్య గొడవ తీవ్ర స్థాయికి చేరింది. కులం పేరుతో దూషించి భారతిపై దాడి చేయడంతో ఆమె మనస్థాపానికి గురై ఇంటికి వెళ్లి వాస్మోల్ తాగింది. ఆమెను భర్త వెంకటేశ్వర్లు ఒంగోలు జీజీహెచ్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు హుస్సేన్‌బీపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జన హృదయ నేత జగనన్న



సమావేశంలో మాట్లాడుతున్న యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపత్రి

పెద్దదోర్నాల: పేద ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అని యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపత్రి చంద్రశేఖర్ కొనియాడారు. నల్లగుంట్లలో మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన మన ఊరికి, మన చంద్రశేఖరన్న కార్యక్రమంలో మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం మాయ మాటలతో ప్రాజెక్టు పనులను పట్టించుకోలేదన్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేసుకుని ఈ నెల 6న ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. గాలను కల్పించారని కొనియాడారు. దీంతో పాటు లక్షల మంది నిరుద్యోగువైఎస్సార్ అధికారంలో ఉన్న సమయంలో పొదుపు మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చారని, ఆయన తనయుడు మరో అడుగు ముందుకు వేసి సున్నా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నారన్నారు. ఆ పార్టీలో ఉన్న పెత్తందార్లు అధికారాన్ని పొందటం, ఆ పెత్తందార్లే జన్మభూమి కమిటీలు వేసుకోవటం ప్రభుత్వంలో వచ్చిన డబ్బంతా పందికొక్కుల్లా దోచుకోవటం చేసేవారని విమర్శించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్నా కాశిరెడ్డి, సర్పంచ్ మొద్దు నాగలక్ష్మి, మొద్దు తిరుపతిరావు, చంద్రకాంత్ నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, కాశీరాం నాయక్, కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న



మల్లంపేటలో మాట్లాడుతున్న శివన్న

దొనకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు వందకు వంద శాతం నెరవేర్చుకున్నారని దర్శి వైఎసాస్సార్ సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద రెడ్డి అన్నారు. మల్లంపేటలో కాలూరి అజయ్‌రమణ, గుమ్మా ఆదినారాయణ, డి.ఇస్మాయేల్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మన ఊరికి- మన శివన్న కార్యక్రమం జరిగింది. తొలుత శివాలయంలో పూజలు చేశారు. ఎస్సీ కాలనీ వాసులు పూలు చల్లుకుంటూ స్వాగతం పలికారు. శివన్న మాట్లాడుతూ 2004లో తన నాన్నగారిని, 2009లో తమను మల్లంపేట గ్రామస్తులు మూకుమ్మడిగా కలిసి గెలిపించారని, వారికి రుణపడి ఉంటామని తెలిపారు.

తండ్రిని మించిన తనయుడు జగనన్న

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పరిపాలన కన్నా ముఖ్యమంత్రి జగనన్న పరిపాలన రాష్ట్ర ప్రజలకు సంతోషం ఇచ్చిందన్నారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, పలు విభాగాల నేతలు కాపా రమణరెడ్డి, శివన్న సతీమణి నందిని, కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, మిట్టా కోటిరెడ్డి, కాలూరి అజయ్‌రమణ, గుమ్మా ఆదినారాయణ, డి.ఇస్మాయేల్, వై.బాలక్రిష్ణ, ముడమంచు చిన్నముసలయ్య, బత్తుల శ్రీను, గద్దర్ నాగరాజు, ఐనోలు నాగేశ్వరరావుచౌదరి, ఐనోలు గురవయ్యచౌదరి, పోలు చెన్నయ్య, పోలు అంతు, వెన్నపూస చెంచిరెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ, షేక్.గఫార్, బత్తుల వెంకటసుబయ్య యాదవ్, కొంగలేటి గ్రేస్ దేవానంద్, పి.ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, బండారు రాజు, చెన్ను బోయిన గురుమూర్తి, ఐనోలు నాగేశ్వరరావు, చీరాల ఇశ్రాయేలు, దేవరాజు, ఎగ్గోని క్రిష్టారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, మోషే, రామగిరి హుస్సేన్, నాగరాజు, డోలా చంద్రా, రాచగొర్ల బోడయ్య, పున్నయ్య, శంకర్, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, ఎంఎల్‌ఓ కె. మార్టిన్,చ గుంటూర్ అమ్మాజీ, అజయ్ వెంకట్ రెడ్డి, ముజాహిద్ పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం సాధ్యం



దర్శి: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



గిద్దలూరులో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



యర్రగొండపాలెం: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి



మార్కాపురంలో పోలియో చుక్కలు వేస్తున్న డీఐఎంహెచ్‌ఓ పద్మావతి

- పల్స్ పోలియో విజయవంతం

దర్శి: ప్రతి చిన్నారికి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. పల్స్ పోలియో సందర్భంగా స్థానిక గడియారం స్తంభం సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని బూచేపల్లి వెంకాయమ్మ పరిశీలించారు. ఆమెతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి నందిని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వైద్యులు ఎన్‌వీ సుబ్బారెడ్డి, నగరపంచాయతీ కమిషనర్ మహేష్ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ (బేస్తవారిపేట): పోలియో వ్యాక్సిన్ వేయించాలని వైఎస్సార్‌సీపీ గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం గిద్దలూరులో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, దేమా శ్రీరాములు, డాక్టర్లు సుమయ, షరీఫ్, భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం విజయవంతం అయిందని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. వైద్యాధికారులు వి.కోటనాయక్, సయ్యద్ నాయబ్ రసూల్, పి.చంద్రశేఖర్, పి.వెంకటేశ్వరనాయక్, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, కె.ఓబులరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలో ఆదివారం నిర్వహించారు. సర్పంచులు గుడ్డెపోగు రమేష్, తోకల నాగమల్లీశ్వరి, వజ్రాల రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. దూపాడులో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, త్రిపురాంతకం గ్రామసర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: ఎంపీడీఓ పార్వతి, బేస్తవారిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీరాజ్ ప్రారంభించారు.

దొనకొండ: మండలంలోని అన్నిగ్రామాల్లో 95 శాతం పల్స్ పోలియో పూర్తి చేసినట్లు వైద్యాధికారి యం.సునీత తెలిపారు.

కురిచేడు: మండలంలో అన్ని గ్రామాల్లో 5500 చిన్నారులకు 30 పోలింగ్ కేంద్రాల్లో 98 శాతం పూర్తి చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

తాళ్లూరు (ముండ్లమూరు): తాళ్లూరు మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముండ్లమూరు మండలంలో మారెళ్ల పీహెచ్‌సీ పరధిలో పరధిలో ప్రారంభించారు.

మార్కాపురం టౌన్/పొదిలి/పొదలి రూరల్/కొనకనమిట్ల/తర్లుపాడు: మార్కాపురం నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు డీఐఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మావతి పేర్కొన్నారు. మార్కాపురం పట్టణ, రూరల్ పరిధిలో 7,309 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.

- పొదిలి పట్టణంలో కమిషనర్ చంద్రశేఖరరెడ్డి పల్స్ పోలియోను ప్రారంభించారు. పట్టణ, రూరల్ పరిధిలో 6716 మందికి పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 98.27 శాతం పూర్తయినట్లు వైద్యులు సుగుణ కుమార్, శరత్‌చంద్ర తెలిపారు. కంభాలపాడులో మాజీ ఎంపీపీ కె.నరసింహరావు పల్స్ పోలియోను ప్రారంభించారు.
- కొనకనమిట్ల, గొట్లగట్టు పీహెచ్‌సీల పరిధిలో 4,560 మంది పిల్లలకుగాను 95 శాతానికిపైగా పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్లు ఎస్పీ బాలయ్య, పృథ్వీరాజ్ పేర్కొన్నారు.
- తర్లుపాడు మండలంలో 3639 మంది చిన్నారులకుగాను 3591 మందికి పోలియో చుక్కలు వేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ తెలిపారు.

ఇంటి స్థలం విషయంలో ఘర్షణ



పరామర్శిస్తున్న కృష్ణ చైతన్య

కొనకనమిట్ల/పొదిలి: ఇంటి స్థలం విషయమై రెండు కుటుంబాల మధ్య తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. ఆదివారం కొనకనమిట్ల మండలం ఇరసలగుండం ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ మద్దతుదారులపై టీడీపీ వర్గీయులు దాడికి తెగబడటంతో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. ఎస్సీ కాలనీలో నివసిస్తున్న బొజ్జా రోజమ్మకు తమ ఇంటి పక్కనే ఉన్న బొజ్జా ఫిలిప్‌కు నివాస స్థలం విషయంలో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో రోజమ్మ, బొజ్జా చంద్రమోహన్, ప్రదీప్‌కుమార్, పవన్‌పై ఫిలిప్‌తోపాటు ఏసయ్య, శ్యాంసన్, ప్రభాకర్ తదితరులు దాడి చేశారు. క్షతగాత్రులను తొలుత పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు, మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించినట్లు బంధువులు చెప్పారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరావు తెలిపారు.

క్షతగాత్రులను పరామర్శించిన కృష్ణ చైతన్య

పొదిలి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యులను ఆదివారం మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా తనయుడు కృష్ణ చైతన్య పరామర్శించారు. ఘటన పూర్వాపరాలు తెలుసుకున్నారు. వైద్యానికి నగదు సాయం అందించారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఆయన వెంట జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, పార్టీ నాయకులు ఎస్.చెన్నారెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి, ఇరసలగుండం సర్పంచ్ ఓబులరెడ్డి, మాజీ ఎంపీటీసీ వరికూటి రమణారెడ్డి తదితరులు ఉన్నారు.



చికిత్స పొందుతున్న ప్రదీప్

సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి



త్రిపురాంతకం మండలం పాత అన్నసముద్రంలో ప్రసంగిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

త్రిపురాంతకం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పాలనను అందించిందనిని యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయ కర్త తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం పాత అన్నసముద్రం, కొత్త అన్నసముద్రంలో మన ఊరు మన చంద్రశేఖరన్న ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడారు. గతంలో వచ్చిన మెజార్టీల కన్నా మంచి మెజార్టీలను అందించాలని కోరారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, పలు విభాగాల నేతలు ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఎస్. పోలిరెడ్డి, ఆర్‌వీ పిచ్చయ్య యాదవ్, గోపాల్‌రెడ్డి, చల్లా యల్లారెడ్డి, సరళ, స్థానిక నాయకులు పి. వెంకటేశ్వర్లు, ఎస్. సుబ్బారావు, రంగబాబు, వెంగళరెడ్డి, సుబ్రహ్మణ్యం, కోటిరెడ్డి, బాలు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబ దేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు.

సమస్యాత్మక కేంద్రాలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సబ్‌కలెక్టర్ రాహుల్ మీనాను వైఎస్సార్ సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పత్తి రవిచంద్ర కోరారు. ఆదివారం సాయంత్రం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మార్కాపురం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 257 పోలింగ్ కేంద్రాల జాబితాను సబ్ కలెక్టర్‌కు తహసీల్దార్లు అందించారు. తర్లుపాడు మండలం జగన్నాథపురంలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రం శిథిలావస్థకు చేరిందని, దానిని ఎస్సీ కాలనీలోని ఎంపీయూపీ స్కూల్‌కు మార్చామని, అదే మండలంలోని గొల్లపల్లి ఎంపీయూపీ స్కూల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని న్యూ ఎంపీయూపీ స్కూల్‌కు మార్చినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో టీడీపీ నేత తాళ్లపల్లి సత్యనారాయణ, బీజేపీ ఇన్‌చార్జి కృష్ణారావు, ఎలక్షన్ డీటీ భాగ్యలక్ష్మి, ఆయా మండలాల తహసీల్దార్లు, మార్కాపురం, పొదిలి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం రేపు

పుల్లలచెరువు: మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో దాదాపు రూ. 5లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ నిర్మించారు. ఇది మంగళవారం ప్రారంభం కానుంది. గ్రామానికి చెందిన నాగమోహన్ రెడ్డి కుటుంబం సొంత గ్రామానికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 5 వేల మందికి ఉచితంగా మంచీ నీరు అందించే విధంగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశారు.

మార్కాపురం అభివృద్ధి నా బాధ్యత



కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, నాయకులు



ఎమ్మెల్యే అన్నాతో కలిసి ప్రచారంలో పాల్గొన్న వెన్నా హనుమారెడ్డి

- వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- రెండో రోజు ముమ్మరంగా సాగిన ఎన్నికల ప్రచారం

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని నియోజకవర్గ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి, చైర్మన్ బాలమురళీకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఇస్మాయిల్‌తో కలిసి పర్యటించారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ఆశీస్సులతో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల తర్వాత అత్యధిక మెజారిటీని గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఇచ్చారని, అదే రీతిలో మార్కాపురం ప్రజలు ఆదరించాలని ఆశిస్తున్నానన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, మార్కాపురం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరిందన్నారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. 4 ఏళ్ల 10 నెలల పాలనలో మార్కాపురం పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గమనించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన అన్నా, చెవిరెడ్డిని ఆదరించాలని కోరారు.కార్యక్రమంలోఏఎంసీమాజీచైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్-2 అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు షెక్షావలి, బి.కాటమయ్య, దొడ్డ భాగ్యలక్ష్మి, దారివేముల హర్షిత, కరీంసా, బుశ్శెట్టి నాగేశ్వరరావు, సిరాజ్, కరీముల్లా, దూదేకుల ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఉస్మాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం



పొదిలిలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

పొదిలి రూరల్: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మేదరమిట్ల వద్ద ఈ నెల 10న నిర్వహించనున్న ‘సిద్ధం’ ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేద్దామని ఆ పార్టీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఆదివారం పొదిలి-దర్శి రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమిలి, దెందులూరు, రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభలకు వచ్చిన ప్రజా స్పందనను చూసి ప్రతిపక్షాల వెన్నులో వణుకు మొదలైందన్నారు. వాటికంటే మిన్నగా మేదరమిట్లలో ఏర్పాటు చేస్తున్న సభకు పార్టీ శ్రేణులంతా కదిలి రావాలని కోరారు. నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, కేవీ రమణారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, చంద్ర, డి.శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్, ఫిరోజ్, సింగారెడ్డి వెంకటేశ్వర్లు, సుభాష్‌చంద్రబోస్, బందీసాహెబ్, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభపై నేడు సమీక్ష

తర్లుపాడు: ఈనెల 10న మేదరమెట్ల సమీపంలో సిద్ధం సభకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఎమ్మెల్యే అన్నా రాంబాబు తన నివాసంలో సోమవారం ఉదయం 11 గంటలకు సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరారు.

శివరాత్రి మహోత్సవాలకు ఆహ్వానం



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గిద్దలూరు రూరల్: శివరాత్రి పండగ సందర్భంగా మండలంలోని కె.ఎస్.పల్లె గ్రామ సమీపంలో గల బీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 8 తేదీ నిర్వహించనున్న వేడుకలకు గిద్దలూరు సమన్వయ కర్త మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిని ఆదివారం గిద్దలూరు నియోజకవర్గ ఆలయ కమిటీ అధ్యక్షుడు చేరెడ్డి యర్రారెడ్డి ఆహ్వానించారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పులి రామక్రిష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధర రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైద్యశాలకు వెళ్లి పెన్షన్ పంపిణీ



వినుకొండలోని పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్ మార్కు

పుల్లలచెరువు: ఇటీవల మండలంలోని మర్రివేముల గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడటంతో గాయపడి పల్నాడు జిల్లా వినుకొండలోని వైద్యశాలలో పి. సుబ్బమ్మ చికిత్స పొందుతోంది. రెండు చోట్లు చేయి విరిగింది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన వలంటీర్ మార్కు వినుకొండలోని వైద్యశాలకు వెళ్లి సుబ్బమ్మకు పింఛన్ అందజేశాడు.

ఎమ్మెల్యే అన్నాతో రెడ్డి యూత్ భేటీ



ఎమ్మెల్యే అన్నాతో రెడ్డి యూత్ సభ్యులు

తర్లుపాడు: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబును తర్లుపాడు రెడ్డి యూత్ సభ్యులు ఆదివారం కలిసి ఘనంగా సన్మానించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, అనంతరం మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డిని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కొలగట్ల శ్రీనివాసరెడ్డి, ఏరువ మహిధర్‌రెడ్డి, ఆర్‌కే, సత్యం, కె.జగదీష్‌రెడ్డి, ఏరువ మస్తాన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోలిరెడ్డి, ఎ.నాగిరెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, నడికట్టు బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి



మాట్లాడుతున్న కృష్ణచైతన్య

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్లు, వైఎస్సార్, జగనన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబును గెలిపించాలని ఆయన తనయుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ కేశవరావు, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, వాణిజ్య విభాగం, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల సుబ్బారావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మురళీ, రామడుగు రమేష్, కౌన్సిలర్ చాటకొండ చంద్ర తదితరులు పాల్గొన్నారు.